



నేటి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 - పేజీలు 8


# నో రేట్.. సెపరేటు..!





- సిగరెట్ ధరల మోత సామాన్యుడికి వాత...!
- ధరల నియంత్రణపైనిఘా ఎక్కడ

యడ్లపాడు,మేజర్ న్యూస్:

చిలకలూరిపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో, చిలకలూరిపేట పట్టణంలో గత కొద్దిరోజులుగా సిగరెట్ల విక్రయాల్లో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. కొత్త బడ్జెట్ లేదా కంపెనీ ధరల మార్పుల సాకుతో డిస్ట్రిబ్యూటర్లు, హోల్‌సేలర్లు కుమ్మక్కై సామాన్య వినియోగదారుడి జేబుకు చిల్లు పెడుతున్నారు. వాస్తవానికి ధరల పెరుగుదల అమలులోకి రాకముందే, కృత్రిమ కొరత సృష్టించి కోట్లు గడిస్తున్న వైనంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 03

## పుష్పశయ్య అలంకారంలో శ్రీ భ్రమరాంబ అమ్మవారు



పెదకాకాని మేజర్ న్యూస్: పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవములో చివరిరోజు శనివారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు పుష్పశయ్య అలంకారములో భక్తులు దర్శించుకున్నారు.

మిగతా 3 లో..

## మెప్మా శాఖలో రూ.9.50 కోట్ల కుంభకోణం

8 మంది అధికారులపై కేసులు నమోదు

పేజీ 3

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావు పేట రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయా లని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. గురువారం వినుకొండ లో మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈనెల 21వ తేదీనరాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లా పర్యటన ఉన్నందున

మిగతా 3లో



## మాజీ మంత్రి అంబటిని కలిసి పరామర్శించిన ఎమ్మెల్సీ అప్పిరెడ్డి

**గుంటూరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను చేధించుకుని రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి గురువారం విడుదలై శుక్రవారం గుంటూరులోని తన నివాసం చేరుకున్న మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబును శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు అంబటి రాంబాబును కలిసిన వారిలో మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, పత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్, వైసీపీ గుంటూరు నగర అధ్యక్షురాలు నూరి ఫాతిమా, గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ తదితరులు ఉన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా
- మంగళగిరిలో కలెక్టర్ విస్తృత పర్యటన



**మంగళగిరి, మేజర్ న్యూస్:** అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. గురువారం మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల పనులు పురోగతిని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. కాజలోని యానిమల్

మిగతా 3

## ఉపాధి పథకంపై వేల్పూరు గ్రామంలో వైఎస్ షర్మిల రచ్చబండ

మిగతా 06

# పిల్లల్లో ఎదుగుదల లోపాన్ని గుర్తించాలి

**– డాక్టర్ షేక్ సలీం బాషా, డీఈఓ**

**గుంటూరు కలెక్టర్ మేజర్ న్యూస్ :** పిల్లల్లో ఎదుగుదల లోపాన్ని ముందుగానే గుర్తిస్తే వాళ్ళు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు వీలుంటుందని, ఆ దిశగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, ఐరావత సూపర్ స్పెషాలిటీ క్లినిక్ సంయుక్తంగా కృషి జరపడం అభినందనీయమని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా పేర్కొన్నారు. గుంటూరులోని ఏ.టి అగ్రహారం ఎస్.కె.బి.యం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నందు గురువారం నిర్వహించిన షార్ట్ స్టేచర్ గ్రోత్ చార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మానవత మెడికల్ క్యాంప్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ సలీం భాషా ప్రసంగిస్తూ విద్యార్థులు చేతుల పరిశుభ్రత పాటించడం ద్వారా ఎన్నో వ్యాధులు దరిచేరకుండా నివారించవచ్చని, ముఖ్యంగా బాలికలు తగినంత నీరు తీసుకోవాలని, విద్యార్థులందరూ తప్పనిసరిగా క్రమం తప్పకుండా నీరు తాగేలా చూసేందుకుగాను పాఠశాలల్లో వాటర్ బెల్ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని, మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు, వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎండోక్రైనా లజిస్ట్ డాక్టర్ వి.బి కాశ్యప జన్నాభట్ల మాట్లాడుతూ ఎండోక్రైన్ సొసైటీ ఆఫ్ ఇండియా చేపట్టిన స్కేల్ (స్కూల్ హెల్త్ అవేర్నెస్ క్యాంపెయిన్ ఫర్ లైఫ్ స్టైల్ & ఎండోక్రైన్ ఎడ్యుకేషన్) ప్రాజెక్టులో భాగంగా ఐరావత, మానవత సంయుక్తంగా ఈ పైలెట్ ప్రాజెక్టు చేపడుతున్నట్టు, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలను సులభంగా గుర్తించేందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్ గ్రోత్ చార్ట్ నుండి ఈ స్క్రీనింగ్ చార్ట్ తయారుచేయడమైనదని, విద్యార్థుల్లో ఎదుగుదల లోపాన్ని ముందే గుర్తించి, వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



సభకు అధ్యక్షత వహించిన టి. ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ శాంతి సమాజ నిర్మాణమే ధ్యేయంగా మానవత సేవలందిస్తుందని, సంస్థ చేపడుతున్న వైద్య శిబిరాలలో భాగంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో నగరంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో ఈ షార్ట్ స్టేచర్ గ్రోత్ చార్ట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం విలువైన సమయాన్ని కేటాయించి, వాళ్లతో కాసేపు ముచ్చటించి ప్రేరణ నింపిన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాజావలి, శేషగిరి సత్యనారాయణ మూర్తి, మానవత కోశాధికారి కోశాధికారి టీవీ సాయిరాం, మహిళా విభాగ చైర్మన్ డాక్టర్ పి కల్పన, కార్యవర్గ సభ్యులు మేకల రామారావు, చావా శివాజీ, సి.హెచ్ వాసు, రాధాకృష్ణ, బి మంగారావు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల బందోబస్తును పరిశీలించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ భవనంలో వరుసగా 7 వ రోజు నిర్వహించబడుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. అసెంబ్లీ భవనం పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నియంత్రణ విధానాలు, వాహనాల తనిఖీలు, సీసీటీవీ పర్యవేక్షణ బీడీ టీమ్ తనిఖీ లు తదితర అంశాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అసెంబ్లీ ఆవరణలోకి ప్రవేశించే వారికి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డులు మరియు అధికార అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించరాదని ప్రవేశ ద్వారాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి సమన్వయ తో డ్యూటీ లు నిర్వహించాలి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వీవీఐపీ, వీఐపీల భద్రతను దృష్టిలో ఉంచుకొని అసెంబ్లీ భవనం లోపలికి వెళ్లే ప్రతి ఒక్కరిని జిల్లా భద్రతా విభాగం సిబ్బంది ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అదేవిధంగా మెటల్ డిటెక్టర్లు, బ్యాగేజీ స్కానర్లుతో సమర్థవంతంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. వీవీఐపీ, వీఐపీల రాకపోకల మార్గాల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులకు దిశానిర్దేశం చేశారు. రూట్ బందోబస్తు సిబ్బంది అప్రమత్తంగా ఉండి, రూట్ మొబైల్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు, బాంబ్ డిస్పోజల్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అనుమతించిన వాహనాలను మాత్రమే నిర్ణీత సమయాల్లో ప్రవేశపెట్టాలని, పార్కింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు ముందస్తుగా తెలియజేసి, సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గౌరవ ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ రవికుమార్, తుళ్లూరు డిఎస్పీ మురళీకృష్ణ, ఎస్బి డీఎస్పీ, శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# 22న రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 22వ తేదీన జిల్లాకు రానున్నారు. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తో కలసి తపాలా శాఖ ఉద్యోగుల సత్కార కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం బొమ్మిడాల నగర్ సత్యసాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంలో 22వ తేదీన మధ్యాహ్నం నుండి జరగనుంది.జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా , గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, తపాలా శాఖ అధికారులతో కలసి బొమ్మిడాల నగర్ సత్యసాయి స్పిరిట్యువల్ సొసైటీ ట్రస్ట్ ప్రాంగణంను గురువారం సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు జరగాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 8 వేల మంది తపాలా శాఖ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారని, ఆ మేరకు అన్ని సౌకర్యాలు పక్కాగా ఉండాలని అన్నారు. తాగునీరు మరుగుదొడ్లు వైద్య



శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, డీఎస్పీ భానోదయ, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, జి.జి.హెచ్ ఆర్.ఎం.ఓ శ్రీనివాసరాజు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, తహసిల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించండి

**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమీషనర్ అప్పలనాయుడులు గురువారం పర్యటించారు. 2వ వార్డు గోలిడొంక ప్రాంత ప్రజల ఫిర్యాదులను పరిశీలించారు. 32వ వార్డు యడ్లలింగయ్య కాలనీ, 33వ వార్డు బాలాజీరావుపేటలోని నైట్ షెల్టర్‌ను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ప్రజల పిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏసుబాబు, ఏసిపి వాణి, కౌన్సిలర్ మొఘల్ రహమత్ బేగ్, ఇంజనీరింగ్ విభాగపు అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు

**- అసెంబ్లీలో ప్లాస్టిక్ నిషేధంపై ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు**

**- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీలో ప్లాస్టిక్ నిషేధంపై నరసరావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు మాటాడుతూ పర్యావరణానికి తీవ్ర హానికరమైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా అరి కట్టేందుకు కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కాలుష్యం పెరుగుతోందని, కాలువలు మూసుకుపోవడం, జంతువులు మృతి చెందడం వంటి సమస్యలు ఎక్కువవుతున్నా యని సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యామ్నా యంగా కాగితం, వస్త్ర సంచుల వినియోగాన్ని ప్రోత్సహించా లన్నారు. ప్లాస్టిక్ తయారీ, నిల్వ, విక్రయాలపై కఠిన పర్యవేక్షణతో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్ర మాలు కూడా నిర్వహించా లని ప్రభుత్వాన్ని కోరారు.



## సత్యం కోసం ప్రాణాలర్పించిన శాస్త్రవేత్త గియోర్డానో బ్రూనో

**– కె.ఎస్. లక్ష్మణరావు మాజీ ఎమ్మెల్సీ**

**గుంటూరు మేజర్ న్యూస్ :** విశ్వం యొక్క అనంతత్వాన్ని దర్శించి ఆధునిక ఖగోళ శాస్త్రానికి పునాదులు వేసిన గొప్ప శాస్త్రవేత్త గియోర్డానో బ్రూనో సూర్యుని చుట్టూ భూమి తిరుగుతుందని చెప్పినందుకు మతోన్మాదులు ఫిబ్రవరి 17, 1600 సంవత్సరంలో సజీవ దహనం చేశారని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పేర్కొన్నారు. గురువారం గుంటూరులోని రైల్ పేటలో గల కన్నా స్కూల్ లో సత్యాన్వేషణలో బ్రూనో బలిదానం పుస్తకావిష్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగా కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ సత్యం కోసం ప్రాణాలర్పించిన ఖగోళ శాస్త్రవేత్త బ్రూనో 426 వ వర్ధంతి జరుపుకుంటు న్నామని పేర్కొన్నారు. విశ్వం అనంతమైనదని,ఆకాశంలో కనబడే నక్షత్రాలు లక్షలాది ఉన్నాయని అవి సూర్యుని కన్నా అనేక రెట్లు ఎక్కువగా ఉన్నా యని మొదటిసారి ప్రపంచానికి తెలిపినారన్నారు. బ్రూనో ఖగోళ శాస్త్రవేత్త మాత్రమే కాదని స్వేచ్ఛ ఆలోచనల కోసం పోరాడిన యోధుడు అని కొనియాడారు.సత్యాన్వేషణలో బ్రూనో బలిదానం పుస్తకాన్ని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఆవిష్కరించి ప్రసంగిస్తూ విశ్వంలో సౌర కుటుంబాలు లక్షలాది ఉన్నాయని బ్రూనో తెలిపారని పేర్కొన్నారు. గెలీలియో, కోపర్నకస్ లాంటి శాస్త్రవేత్తలు బ్రూనో ఆలోచనలను శాస్త్రీయంగా రుజువు చేసి సూర్యుని చుట్టూ గ్రహాలు తిరుగుతున్నాయని, భూమి విశ్వానికి కేంద్రం కాదని రుజువు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కన్నా మాస్టర్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్ బాబు, జన విజ్ఞాన వేదిక సైన్స్ అండ్ టెక్నాలజీ సబ్ కమిటీ కన్వీనర్ టి. ఆర్. రమేష్, జిల్లా నేతలు సుభాని, ప్రవీణ్ లు పాల్గొని ప్రసంగించారు

# నా రేట్.. సెపరేటు..!



మొదటి పేజీ తరువాయి

**అంచెలంచెలుగా అక్రమ లాభాల వేట**

సాధారణంగా ఏదైనా వస్తువుపై గరిష్ట విక్రయ ధర (ఎమ్మార్పీ) నిర్ణయించిన తర్వాతే ఆ ధరలకు అమ్మాలి. కానీ ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది: మార్చిలో ధరలు పెరుగుతాయనే ముందస్తు సమాచారంతో, పాత స్టాక్‌ను దాచిపెట్టి, ఒక్కో ప్యాకెట్‌పై ఏకంగా 30 నుండి 70 అదనపు ధరకుఅమ్ముతున్నారు . డిస్ట్రిబ్యూటర్ల నుంచి అదనపు ధరకు కొంటున్నామనే నెపంతో వీరు మరో 20 పెంచుతున్నారు. చివరకు దుకాణదారుల వద్దకు వచ్చేసరికి వారు కూడా తమ లాభం కోసం మరో 15 కలుపుతున్నారు. ఫలితంగా, ఒక సామాన్య వినియోగదారుడు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే దాదాపు 80 నుండి 90 వరకు అదనంగా చెల్లించాల్సి వస్తోంది.

**అధికారుల మౌనం.. ప్రైవేటు వ్యక్తుల రాజ్యం**

అన్ని గ్రామాలలో బహిరంగంగానే ఇంత పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్నా, విజిలెన్స్ అధికారులు లేదా సంబంధిత శాఖ అయిన లీగల్ మెట్రాలజీ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. తనిఖీల కరువుగోడౌన్లలో నిల్వలను తనిఖీ చేసి, కృత్రిమ కొరతను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చర్యల భయం లేదునిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన జరిమానాలు లేదా లైసెన్సుల రద్దు వంటి చర్యలు లేకపోవడంతో వ్యాపారులు యథేచ్ఛగా దోచుకుంటున్నారు. కోట్లకు పడగెత్తుతున్న ప్రైవేటు వ్యాపారులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని పట్టణ ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. వ్యాపార లాభాల కోసం సామాన్యులను బలిపశువులను చేయడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, చిలకలూరిపేట నియోజకవర్గ సిగరెట్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, అక్రమంగా రేట్లు పెంచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సిగరెట్లపై సుంకాలు పెంచడం తో పెరిగిన ధరలు ఇంకా అందుబాటులోకి రాకపోవడం, ధూమపానప్రియుల బలహీనతల ను అడ్డం పెట్టుకొని జరుగుతున్న ఈ అరాచకాన్ని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## పుష్పశయ్య అలంకారములో
# శ్రీ భ్రమరాంబ అమ్మవారు

మొదటి పేజీ తరువాయి

ఉదయం సుప్రభాతసేవ, హారతులు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, మహానివేదన జరిగినవి. సాయంత్రం గం. 4.00 నుండి ఆలయ ప్రాంగణములో బ్రహ్మోత్సవములలో చతుర్వేద పారాయణ వేదసదస్యము నిర్వహించినారు. గం. 6.00 నుండి పంచహారతులు, ద్వాదశ ప్రదిక్షణములు, పుష్పశయనోత్సవము, ఫలప్రదానములు, దంపతులకు తాంబూలములు, పవళింపు సేవలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు విజయవంతము అయినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, పాలకమండలి ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ధర్మకర్తలమండలి సభ్యులు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు ద్విగిజయముగా నిర్వహించుటకు సహకరించిన వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, ప్రజాపతినిధులు, పత్రికా ప్రతి నిధులు, స్వచంద్ర సంస్థలు, గ్రామ పెద్దలు, తదితరులకు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, చేబ్రోలు వెంకట భాస్కర పున్నారావు, కంభంపాటి వెంకయ్య, కొమ్మూరి మల్లికార్జునరావు, భైరపనేని ధనలక్ష్మీ, కొండలత, దూపాటి శివ శంకరరావు, వడ్లమూడి సువర్ణలక్ష్మి, వుల్లం రాజేశ్వరి, బండారు మల్లేశ్వరి, వరికూటి వీర సుధాకరరావు, బాణవత్ మంగమ్మ, పాముదుర్తి నాగలక్ష్మి, పేటేటి ధనమహేశ్వర ప్రసాదు -యక్స్ అఫిషియో సభ్యులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రాష్ట్ర గిరిజన విభాగం అధ్యక్షుడిగా
# గుండా సురేంద్ర నియామకం

**పొన్నూరు, మేజర్ న్యూస్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా, రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన గుండా సురేంద్రను రాష్ట్ర గిరిజన విభాగం (మైదాన ప్రాంతం) అధ్యక్షుడిగా నియమించారు. గుండా సురేంద్రాను మైదాన ప్రాంతం ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి యందేటి వెంకటసుబ్బయ్య ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. గుండా సురేంద్రకు సామాజిక వర్గాల సమస్యలపై అవగాహన ఉండడంతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా ఈ పదవి లభించిందని నాయకులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్టీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని గుండా సురేంద్ర హామీ ఇచ్చారు. పార్టీ ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకంతో రాష్ట్ర వ్యాప్తంగా మరియు రాయచోటి నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మెప్మా శాఖలో
# రూ.9.50 కోట్ల కుంభకోణం

మొదటి పేజీ తరువాయి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేటలో మెప్మా శాఖ లో భారీ అవకతవకలు వెలుగుచూశాయి. ఈ సందర్భంగా గురువారం పట్టణ వన్‌టౌన్ సీఐ మీడియా సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ నకిలీ గ్రూపులు సృష్టించి సుమారు రూ.9 కోట్ల నిధులను గోల్‌మాల్ చేసినట్లు ఆరోపణలు రావడంతో పోలీసు లు కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు అఖిల ఫిర్యాదు చేయగా, నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రాథమిక దర్యాప్తులో శాఖలోని ఎనిమిది మంది అధికా రులు నిధులను పక్కదారి పట్టించడంలో సహకరించినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రణతి, దీప, భూదేవి, మల్లికార్జునతో పాటు మరికొందరిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని వన్‌టౌన్ సి.ఐ ఫిరోజ్ వివరించారు.

## నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులను
# సకాలంలో పూర్తిచేయాలి

మొదటి పేజీ తరువాయి

బర్త్ కంట్రోల్ (ఏబిసి) కేంద్రంలో డాగ్స్ కెన్నల్స్, ప్రీ ఆపరేషన్ గది, ఆపరేషన్ గది, ఫుడ్ ఫీడింగ్ ఏరియాను , రికార్డులను పరిశీలించారు. ఏబిసి సెంటర్ లో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ సర్జరీలు సజావుగా నిర్వహించి పూర్తి ఆరోగ్యంగా ఉండేలా నిరంతరం వైద్య సేవలు అందించాలన్నారు. కేంద్రాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కాజాలో ఎ 17. 18 సెంట్లలోని ఈస్ట్ లేక్ వద్ద రూ.2.70 కోట్లు తో ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్, పిల్లల పార్కు, మొక్కల పెంపకం పనులను, ఎన్ ఆర్ ఐ సమీపంలో ఎంటీఎంసీ, సిఎస్ఆర్ నిధులు రూ.46 లక్షలతో 0.75 ఎకరాల్లో నిర్మిస్తున్న వైట్ ఫీల్డ్ పార్కులో పనులను కలెక్టర్ పరిశీలించారు. పూర్తి స్థాయిలో పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాకింగ్ ట్రాక్ పూర్తిగా చదునుచేయాలని, పార్క్ ల నిర్వహణ సజావుగా కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాళి మాత దేవాలయం సమీపంలో స్వయం సహాయక సంఘాల సభ్యుల నిర్వహణలో పనిచేస్తున్న యాస్పిరేషనల్ టాయిలెట్లను పరిశీలించారు. పర్యావరణహితంగా ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన కల్పిస్తూ అక్కడ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎనీ టైం బ్యాగ్ కియోస్క్ పనితీరును పరిశీలించారు. మరుగుదొడ్ల నిర్వహణ చక్కగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. కొలనుకొండలో కమ్యూనల్ స్థలాలను పరిశీలించి, నివేదిక అందించాలని తహశీల్దార్ కు సూచించారు. తాడేపల్లి లోని ఆంధ్ర రత్న పంపింగ్ స్టేషన్ నుంచి పాతూరు వెళ్లే రోడ్డులో మెప్మా ఆధ్వర్యంలో 40 షాపులతో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ స్థలాన్ని పరిశీలించారు. ప్రజలకు ఆహ్లాదకరంగా వాతావరణంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు అమ్ముకునేలా స్మార్ట్ స్ట్రీట్ ను తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. స్మార్ట్ స్ట్రీట్ రాష్ట్రంలో ప్రథమంగా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ట్రాఫిక్ రద్దీ కి అనుగుణంగా రూ.1.69 కోట్ల తో అభివృద్ధి చేస్తున్న ఉండవల్లి సెంటర్‌లో పనులను పరిశీలించారు. రాజధాని ప్రాంతం నుంచి వచ్చే వాహనాలకు ఇబ్బందులు లేకుండా విస్తరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. నులకపేటలోని నాలుగు ఎకరాల చెరువును అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ. ఆరు కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని, స్వర్ణ వార్డు కార్యాలయంను సందర్శించి, అన్ని విభాగాలను పరిశీలించారు. కార్యాలయాలు పరిశుభ్రత మరింతగా మెరుగుపరచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పొడి వ్యర్థాల నిర్వహణకు ప్రకాష్ నగర్ లో నూతనంగా రూ. 96.74 లక్షలతో నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పొడి వ్యర్థాలతో పాటు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా నిర్వహణ చేయాలని అధికారులకు సూచించారు. ఎంటీఎంసీ పరిధిలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులను వేగవంతం చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెనాలి ఇన్చార్జి సబ్ కలెక్టర్ లక్ష్మీకుమారి, ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా, తహశీల్దార్లు దినేష్ రాఘవేంద్ర, సీతారామయ్య, అదనపు డిప్యూటీ కమిషనర్ శకుంతలా దేవి, డిప్యూటీ కమిషనర్లు శ్రీకాంత్, శ్రీనివాసరావు, డీసీపీ అశోక్, ఎస్సీ లీలా కృష్ణ, ఏడీసీఎల్ ఈఈ బసవేశ్వర రావు, సెక్రటరీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు
# పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

మొదటి పేజీ తరువాయి



అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వినుకొండ పట్టణ ప్రాంతంలో పర్యటించ నున్నారని అన్నారు. ఈ సందర్భంగా అన్ని కార్యాలయాలు, కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని అన్నారు. అందుకు సంబంధించి ఆయా జిల్లా అధికారులు నివేదికలను తయారుచేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. సభా వేదిక ప్రాంగణం, హెలిపాడ్, లను జిల్లా కలెక్టర్ పర్యటించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల పేరెత్తే అర్హత వైసీపీకి లేదు

**– బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ వర్గాల సంక్షేమాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులకు వారి పేరెత్తే అర్హత లేదని బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు వైసీపీ నాయకుడు, దేవాదాయ శాఖ మాజీ ప్రభుత్వ సలహాదారు జ్వాలాపురపు శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఏ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణులకు మేలు జరిగిందనే అంశంపై చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానిదైతే అధికారం చేపట్టిన వెంటనే కార్పొరేషను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత గత వైసీపీ ప్రభుత్వానిది. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, కె. బుచ్చి రాంప్రసాద్ ను, కార్పొరేషన్ డైరెక్టర్లను విమర్శించే స్థాయి వైసిపి నేత, దేవాదాయ శాఖ మాజీ ప్రభుత్వ సలహాదారు అయిన జ్వాలాపురపు శ్రీకాంత్ కు లేదు. 2015 నుండి 2019 వరకు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలు అమలు చేశామన్నారు., వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి, బ్రాహ్మణులను వైసీపీ పాలకులు మోసం చేశారు. మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్, కె. బుచ్చి రాంప్రసాద్ నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు తెస్తే చూసి ఓర్వలేని వైసిపి నేత జ్వాలాపురపు శ్రీకాంత్ చైర్మన్ అయిన బుచ్చి రాంప్రసాద్, డైరెక్టర్లు, కూటమి ప్రభుత్వంపై వ్యంగ్యంగా పాలిచ్చే ఆవుని కాదని, తన్నే దున్నపోతును బ్రాహ్మణులు తెచ్చుకున్నారని జ్వాలాపురపు శ్రీకాంత్ మాట్లాడడం చూస్తే రాష్ట్రంలోని బ్రాహ్మణులు నవ్వుకుంటున్నరన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా నిరుపేద బ్రాహ్మణు లను ఆదుకునేందుకు చైర్మన్ కె. బుచ్చి రాంప్రసాద్ నేతృత్వంలో కార్పొరేషన్ డైరెక్టర్లు చక్కటి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, బడ్జెట్లో కేటాయించిన నిధులతో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని నిరుపేద బ్రాహ్మణులను ఆదుకుంటామని ఒక ప్రకటనలో తెలిపారు.



## భవిష్యత్తుకు మార్గదర్శి మై టీడీపీ యాప్ టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి



**మాచర్ల మేజర్ న్యూస్ :** ప్రజలందరి భవిష్యత్తుకు మార్గదర్శి మై టీడీపీ యాప్ అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి చెప్పారు. గురువారం 13వ వార్డుల్లో ఇంటింటికి తిరిగి మై టీడీపీ యాప్ ను తాను డౌన్ లోడ్ చేసుకున్నానని.., మీరు చేసుకోండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వార్డు వీధుల్లో మై టీడీపీ యాప్ గోడ పత్రులను ఇంటి గోడలకు స్వయంగా అంటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ.. మై టీడీపీ యాప్ నందు ప్రభుత్వ తీసుకునే నూతన నిర్ణయాలు, సంక్షేమం, అభివృద్ధి పథకాల వివరాలు వంటి అనేక ప్రజా ప్రాయోజిత సమాచారం అందుబాటులో ఉంటుందని, ప్రతిఒక్కరికీ ఆ సమాచారం అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం ముఖ్యమంత్రి కృషి

**–ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్**

**పెద్దకాకాని మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా రూపొందాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉండాలని ప్రధాన ఏజెండాతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం పనిచేస్తున్నారని అందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రాష్ట్ర ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు పెదకాకాని మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వారికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు చెక్కులు అందుకున్న వారిలో వెనిగండ్ల గ్రామానికి చెందిన మల్లవరపు విజయబాబు 71,375/–, లావుడియా భువనేశ్వర నాయక్ 46,479/–,



రామచంద్రపాలెం గ్రామానికి చెందిన బండారుపల్లి నంద కిషోర్ (చైల్డ్ )జ/గా గౌతమీ 43,734/–, తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన గుత్త అప్పారావు 1,05,699/–, వెంకటకృష్ణపురం గ్రామానికి చెందిన సంకు సాంబశివరావు 1,20,000 /– దానబోయిన మల్లేశ్వరి 21,084/–, పెద్ది దుర్గమురళి 1,34,105/ కొప్పురావూరు గ్రామానికి చెందిన బేబీ విన్నకోట విజయ పద్మిని జ/గా లక్ష్మి మనోహర్ గారికి 61,359/– లు ఉన్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ తో పాటు మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు.

## కార్డ్స్ సేవా సంస్థ కృషి అభినందనీయం



**గురజాల మేజర్ న్యూస్:** గురజాల పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం నందు ఆర్డిఓ ఆఫీస్ ఏవో సుజాత సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష మోడల్ ప్రశ్న జవాబు పేపరు ఏవో ఆవిష్కరించారు,ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగ కార్డ్స్ సమస్త ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన ఆర్థిక సహాయం చేస్తుంటారని కార్డ్స్ సమస్త సేవలను ఈ సందర్భంగా అభినందించారు, కార్డ్స్ సమస్త డిప్యూటీ డైరెక్టర్ అమర్ నాథ్ మాట్లాడుతూ విద్యతోటే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఆ ఉద్దేశంతోటే కార్డ్స్ సమస్త ప్రతి గ్రామంలో బాలబాట పాఠశాలను ఏర్పాటుచేసి కార్డ్స్ సమస్త ఉపాధ్యాయులచే పేద విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను బోధిస్తున్నారని, కార్డ్స్ సంస్థ లో చదివిన ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో ఉన్నారని ఈ సందర్భంగ ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గురజాల ఏరియా కోఆర్డినేటర్ దయామని, దాచేపల్లి కోఆర్డినేటర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు యూనిఫాం పంపిణీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, ఆయన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి ఆదేశాల మేరకు శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం యూనిఫామ్ లు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ శివప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో పారిశుధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినుకొండ మునిసిపల్ కార్మికులకు శివశక్తి ఫౌండేషన్ వారు యూనిఫాంలు అందజేయటం అభినందనీయమన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు – లీలావతి దంపతులు అందిస్తున్న సేవలు ఈ ప్రాంత ప్రజలు మరువలేనివన్నారు. పట్టణ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణన్ని అందించే పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ యూనిఫామ్ లు అందిస్తున్న శివశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా 180 మంది కార్మికులకు యూనిఫాంలను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ ఫణి కుమార్, పొలిటికల్ మేనేజర్ దిలీప్, చైర్మన్ దస్తగిరి షకీలా, రోశయ్య, టిడిపి నాయకులు పివి సురేష్ బాబు, నంది నరసింహారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి



**మాచర్ల మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా జరుగుతున్న అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కేరాఫ్ గా నిలుస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి ఉద్ఘాటించారు. గురువారం స్థానిక 13వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు భూమిపూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని.., నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.., వైసీపీ హయంలో రాజ్యమేలిన ఆరాచకాలకు స్వస్తి పలికి.., ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, ఎమ్మెల్యే జూలకంటి సారధ్యంలో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. స్థానిక మున్సిపాలిట పరిధిలో ఇప్పటికే దాదాపు రూ. 10 కోట్లతో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తున్నామని.., రూ. 124 కోట్లతో త్వరలో తాగునీటి కోసం కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ ద్వారా ఖర్చు చేయనున్నమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి





**తాడేపల్లి మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజయవాడ ట్రాఫిక్ సిఐ సిహెచ్ కిషోర్ బాబు కోరారు .గురువారం మండల పరిధిలోని కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజీ బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన జరుగుతున్న ప్రాణ నష్టాలు అరికట్టటానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన రోడ్లు నెత్తురోడుతున్నాయన్నారు. ప్రతి ఏటా ఐదు లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు అరికట్టాలంటే భద్రత నియమాలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసేవారు హెల్మెట్ కారు డ్రైవింగ్ చేసేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అతివేగం పనికిరాదని మద్యం సేవించీ డ్రైవింగ్ చేయరాదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్లు మాట్లాడవద్దని డ్రైవర్లను కోరారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్లు ఏవీఎస్ ప్రసాద్ డాక్టర్ రాజశేఖర్ వెంకట్ రామ్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరిలో ఫిబ్రవరి 22 నుంచి మార్చి 5 వరకు జరగనున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ ఈవో, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ నెల 22న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను ప్రారంభించాలని మంత్రిని కోరారు. ప్రమాణస్వీకారం తర్వాత ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మొదటిసారి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ను ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కోగంటి సునీల్ కుమార్ తో పాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తెనాలి నియోజకవర్గ పరిధిలోని 14 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన గురువారం అందించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూ. 11.55 లక్షల చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## నాగ శ్రీను రాయల్ ఆరోగ్యం కోలుకోవాలని టెంకాయలు కొట్టిన అభిమానులు



**వినుకొండ మేజర్ న్యూస్**

నాగ శ్రీను రాయల్ 16వ సంవత్సరం నుంచి మెగా ఫ్యామిలీతో నడుస్తూ మధ్యలో ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎంతమంది ప్రభావితం చేసిన పక్కన ఉన్న పార్టీకి వెళ్ళకుండా మెగా ఫ్యామిలీ నమ్ముకొని ప్రజారాజ్యం నుంచి మరియు జనసేన పార్టీ వరకు స్థిరంగా నిలబడుతూ ప్రజా క్షేత్రం లో ప్రజలకు సేవ చేస్తూ ఉన్నారు నియోజకవర్గంలో ఎన్నో ఎంతోమందికి ఆర్థిక సహాయాలు, ఎంతోమందికి అన్నదానాలు,చలివేంద్రాలు, మెగాస్టార్ పుట్టిన రోజున మార్చురీ బాక్సులు, రక్తదానాలు మరెన్నో సేవా కార్యక్రమాలు.చేశారు నాగ శ్రీను రాయల్ దగ్గర 100 రూపాయలు ఉంటే 120 రూపాయలు దానం చేసే మహోన్నతన వ్యక్తి శ్రీ కొంజేటి నాగ శ్రీను రాయల్ త్వరగా ఆరోగ్యం కోలుకొని ప్రజా క్షేత్రం లోకి వచ్చి మరెన్నో ఉన్నతమైన పదవులను అలంకరించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ఈరోజు వినుకొండ పట్టణంలోని గుంటి ఆంజనేయ స్వామి గుడి వద్ద నాగ శ్రీను రాయల్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని 101 టెంకాయలు కొట్టి మరియు ఆకు పూజ కార్యక్రమం చేపీయడం జరిగింది. ఎంతోమంది అభిమానులు స్వచ్ఛందంగా వచ్చి దేవుని ప్రార్థిస్తూ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## సీఎం వినుకొండ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 21వ తేదీన వినుకొండ పట్టణంలో పర్యటించనున్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన విచ్చేసి, పట్టణంలో పారిశుధ్య పనులు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గురువారం పర్యటన ఏర్పాట్లను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీఎం బహిరంగ సభ నిర్వహించనున్న ఎన్ ఎస్ పి గ్రౌండ్‌ను సందర్శించిన జీవీ , వేదిక నిర్మాణం మరియు ప్రజల కోసం చేయాల్సిన సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు. సీఎం హెలికాప్టర్ దిగేందుకు సిద్ధం చేస్తున్న జూనియర్ కాలేజీ గ్రౌండ్‌ను పరిశీలించి భద్రతా పరమైన చర్యలపై ఆరా తీశారు. జూనియర్ కాలేజీ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కూడా ఆయన సందర్శించారు. జీవీ మాట్లాడుతూ..పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా , ఎస్పీ కృష్ణారావు , అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, రక్షిత తాగునీరు సరఫరాకు అత్యధిక ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

**– మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష**





**మంగళగిరి, మేజర్ న్యూస్:** ప్రజలకు పారిశుద్ధ్యం, రక్షత తాగునీరు సరఫరాకు అత్యధిక ప్రాధాన్యతిస్తూ ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. గురువారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్, ఎంటీఎంసీ ప్రత్యేక అధికారి అశు తోష్ శ్రీవాస్తవ తో కలిసి మంగళగిరి నియోజకవర్గం లో అభివృద్ధి, రెవెన్యూ అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, మురుగునీరు పారుదల, విద్యుత్ సరఫరా పై ప్రజలు తెలిపిన సమస్యలు తక్షణమే పరిష్కరించేల చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో తాడేపల్లి, మంగళగిరి , దుగ్గిరాల మండలాలలోఇంటి స్థలాల రెగ్యులైజేషన్ దరఖాస్తులు వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత భూములు జాబితాల నుంచి స్థలాల తొలగింపు, ఇతర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం కోసం నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారుల ద్వారా కలెక్టర్ కార్యాలయంకు అందించాలన్నారు. ఏంటీఎంసీ పరిధిలో యూజీడీ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కెఎల్ యూనివర్సిటీ రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. రేవేంద్రపాడు బ్రిడ్జి, ఉండవల్లి, రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలన్నారు. దుగ్గిరాల మండలంలో హౌసింగ్ లేఅవుట్ లలో కాంట్రాక్టర్ స్టేజ్ డివియేషన్ వెంటనే సరి చేసేలా హౌసింగ్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి పనుల నిర్వహణలో ఇబ్బందులు ఉంటే సత్వరమే జిల్లా స్థాయి అధికారులు దృష్టి కి తీసుకొస్తే సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

సమీక్ష సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా విలేకరులతో మాట్లాడుతూ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. కాజా వద్ద ఎబీసీ సెంటర్ ను, ఈస్ట్ లేక్ వద్ద దాదాపు రూ. 2 కోట్ల సీఎస్ఆర్ తో ఏర్పాటు చేస్తున్న పార్కును, వైట్ ఫీల్డ్ పార్కు ను, ఉండవల్లి సెంటర్ విస్తరణ పనులను, మెటీరియల్ రికవరీ సెంటర్ వద్ద పనులను పరిశీలించడం జరిగిందన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు అందించామన్నారు. నియోజకవర్గంలోని అన్ని రెవెన్యూ సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతనంగా నిర్మిస్తున్న పార్కుల పనులు 80 శాతం పూర్తయ్యాయని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. తాడేపల్లి లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ను మే నాటికి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ సమర్థవంతంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిడమర్రు వద్ద ఆర్వోబీ ని సాధ్యమైనంత వరకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిర్మించేందుకు ఉన్న అన్ని అవకాశాలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్, అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి నిడమర్రు రైల్వే ట్రాక్ పై నిర్మించనున్న ఆర్ఓబీ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో తెనాలి ఇన్చార్జి సబ్ కలెక్టర్ లక్ష్మీకుమారి, ఎంటీఎంసీ కమిషనర్ అలీంబాషా, హౌసింగ్ పీడీ ప్రసాదు, ఐసీడీఎస్ పీడీ ప్రసునా, తహశీల్దార్లు దినేష్ రాఘవేంద్ర, సీతారామయ్య, సునీత,అదనపు డిప్యూటీ కమిషనర్ శకుంతలా దేవి, డిప్యూటీ కమిషనర్లు శ్రీకాంత్, శ్రీనివాసరావు, డీసీపీ అశోక్, ఎస్సీ లీలా కృష్ణ, సెక్రటరీ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి విద్యుత్ వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వ్యర్థాల పునర్వినియోగం దిశగా జిఎంసి ముందడుగు

### నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు, వ్యర్థాల పునర్వినియోగం దిశగా గుంటూరు నగరపాలక సంస్థ వేగంగా అడుగులు వేస్తోందని, అందులో భాగంగా తడి వ్యర్థాలతో విండ్రో కంపోస్ట్ యూనిట్, నిర్మాణ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ కోసం సి&డి వేస్ట్ ట్రీట్మెంట్ ప్లాంట్, వ్యర్థాల నుండి ఇంధనాన్ని తయారు చేసే బయో గ్యాస్ ప్లాంట్‌లను శాశ్వత ప్రాతిపదికగా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. గురువారం నాయుడుపేటలోని జిందాల్ ప్లాంట్ సమీపంలో ఆయా ప్లాంట్స్ ఏర్పాటుకు పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నాయుడు పేటలో గుర్తించిన ప్రాంతాన్ని ప్లాంట్ల ఏర్పాటుకు వీలుగా తక్షణమే సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను, ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్రమైన మ్యాప్‌ను రూపొందించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న నగర అవసరాలకు అనుగుణంగా ఆధునిక పద్ధతుల్లో వ్యర్థాల నిర్వహణ జరగాలని, ఈ ప్లాంట్లు అందుబాటులోకి వస్తే నగర పారిశుద్ధ్యంలో మంచి మార్పులు వస్తాయన్నారు. పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఈఈ విష్ణు, డిసిపీ సూరజ్ కుమార్, డిఈఈ సతీష్ కుమార్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, సర్వేయర్ సుభాని పాల్గొన్నారు.



# మొలకలూరు సమస్యపై ఎంపీని కలిసిన ఎమ్మెల్యే చదలవాడ

## హాస్టల్‌ను యథాతథంగా కొనసాగించాలని ఎన్ఎండీ ఫరూక్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట సమీపంలోని మొలకలూరు వద్ద మైనారిటీ కళాశాల ఆస్తుల పరిరక్షణ కోసం జరిగిన నిరసనల నేపథ్యంలో గురువారం నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు సంబంధిత అంశాలపై ఎంపీని కలిసి వివరించారు. నరస రావుపేట సత్తెనపల్లి రోడ్డుపై ముస్లిం మైనారిటీ సంఘాల నాయకులు బైఠాయించి ధర్నా చేపట్టడంతో గంటల పాటు రాకపోకలకు అంతరాయం కలిగింది. కళాశాల ఆస్తులను రక్షించాలని డిమాండ్ చేస్తూ ఆందో ళన కొనసాగగా పోలీసులు అక్కడే ఉండి చర్చలు జరిపారు. ములకలూరు వద్ద ఉన్న బాలికల వసతిగృహాన్ని కేంద్రీయ విద్యాలయా నికి కేటాయించవద్దని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థినుల ప్రయోజనా లను దృష్టిలో ఉంచుకుని హాస్టల్‌ను యథాతథంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కు వినతిపత్రం అందజేశారు.



# ఉపాధి పథకం పై వేల్పూరు గ్రామంలో రచ్చబండ నిర్వహించిన వైఎస్ షర్మిల





**వినుకొండ మేజర్ న్యూస్ :** వేల్పూరు గ్రామంలో వైయస్ షర్మిల నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో నిరుపేదల జీవితంలో ఎన్నో మార్పులు తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి ప్రధాని నరేంద్రమోదీ తీరని అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం, వేల్పూరు గ్రామంలో గురువారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఎంతో మంది పేదల కడుపు నింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని చంపుతుంటే జగన్ నోరువిప్పకపోవడం అన్యాయమన్నారు. ఉపాధి హామీ పథకం వచ్చాక గ్రామాల్లో కరువు, కాటకాలు, వలసలు, ఆకలిచావులు తప్పాయని షర్మిల అభిప్రాయపడ్డారు. పేదల కడుపు నింపే ఉపాధిపై బీజేపీ కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని చూస్తున్నారని, కొత్త చట్టం తెచ్చి గ్రామాల్లో ఉపాధి లేకుండా చేశారని విమర్శించారు. వీబీజీరామీజీ పథకం తెచ్చి రాష్ట్రాల నెత్తిన 40 శాతం భారం మోపారన్నారు. రాష్ట్రం ఇప్పటికే 11 లక్షల కోట్ల అప్పుల్లో ఉందిదని, ఏటా ప్రభుత్వం నడవాలి అంటే 1 లక్ష కోట్ల అప్పులు తేవాల్సి ఉండగా జరుగుతున్న అన్యాయంపై మోదీ నిర్ణయాలపై బాబు జగన్, పవన్ నోరు మెదపరని, రాష్ట్రానికి నష్టం జరుగుతున్నా వ్యతిరేఖించటం లేదని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలి అంటే మళ్లీ కాంగ్రెస్ అధికారంలో రావాలి అని షర్మిల రచ్చబండలో పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తరావీహ్ నమాజ్ తో పాపాల క్షమాపణ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రంజాన్ మాసంలో చేసే రాత్రి ప్రార్థననే తరావీహ్ నమాజ్ అంటారు. తరావీహ్ నమాజ్ కు ఖియాముల్ లైల్ (రాత్రుల్లో నమాజ్ కోసం నిలబడుట), తహజ్జుద్ (రాత్రి ఇషా నమాజ్ తరువాత ఉదయం ఫజర్ అజా కంటే కంటే ముందు మేల్కొని ఆచరించే ఆరాధన) అనే పేర్లు కూడా ఉన్నాయి. తరావీహ్ అంటే (విశ్రాంతి తీసుకోవడం),(ప్రశాంతత పొందడం) అనే అర్థాలు ఉన్నాయి. ప్రతి నాలుగు రకాతుల తరువాత దైవ ప్రవక్త మొహమ్మద్ (స.అ. సం) తో పాటు సహాబాలు సైతం విశ్రాంతి తీసుకుని ప్రశాంతత పొందేవారు. దైవ ప్రవక్త మొహమ్మద్ (స.అ. సం) తరావీహ్ నమాజ్ ఎనిమిది రకాతులను మాత్రమే చదివేవారు, చదివించేవారు. ముస్లిం సోదరులు ప్రతిరోజు ఐదు పూటలా ఆచరించే నమాజ్ విధి (తప్పనిసరి) చేయకముందే విధి చేసిన నమాజ్ తరావీహ్ నమాజ్. అల్లాహ్ యొక్క ప్రవక్త మొహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా అన్నారు. "ఎవరైతే రంజాన్ మాసం లో విశ్వాసం తో పాటు పుణ్యాలు లభిస్తాయనే ఆశతో తరావిహ్ నమాజ్ పాటిస్తారో వారి గత పాపాలు క్షమించబడతాయి." (అల్-బుఖారీ, ముస్లిం). ప్రళయదినం రోజు అల్లాహ్ ముందు దైవ గ్రంథం దివ్య ఖురాన్ సిఫార్సు చేస్తుందని, రంజాన్ మాసం అంతటా తరావీహ్ నమాజ్ చేసే వారికి అపారమైన ప్రతిఫలం లభిస్తుందని ముస్లింల ప్రగాఢ విశ్వాసం. తరావీహ్ నమాజును ఇంట్లో కూడా చేసుకోవచ్చు. నిజానికి ప్రవక్త (స.అ.సం) తన తరావీహ్ నమాజ్ లలో ఎక్కువ భాగాన్ని ఇంట్లోనే చేసేవారు.

### తరావీహ్ అంటే ఏమిటి ?

విశ్రాంతి లేదా ప్రశాంతత అని అర్థం, తరావీహ్ అనేది రంజాన్ నెలలో ప్రతి రాత్రి ఇషా నమాజ్ తర్వాత చేసే స్వచ్ఛంద నమాజ్. ఇది బాగా సిఫార్సు చేయబడిన సున్నత్ కావడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మసీదుల్లో ఈ పవిత్ర నెలలోని ప్రతి రాత్రి పురుషులు, స్త్రీల కోసం సామూహిక తరావీహ్ నమాజ్ నిర్వహిస్తారు.

# కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులకు టిసిఎస్ లో ఉద్యోగాలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కాలేజీ విద్యార్థులు ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో మెరుగైన ప్రతిభ కనబరిచి 9 మంది ఉద్యోగా లకు ఎంపికయ్యారు. గత ఏడాది నవంబర్‌లో రాత పరీక్ష, డిసెంబర్‌లో ఇంటర్వ్యూలు నిర్వ హించగా తాజాగా ఫలితాలు విడుదల య్యా యి. ఫలితాలు వచ్చిన వెంటనే కాలేజీలో ఆనంద వాతావరణం నెలకొంది. ఎంపికైన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాలేజీలో చేరిన ప్రతి విద్యార్థి ఒక చేతిలో డిగ్రీ సర్టిఫికేట్, మరొక చేతిలో ఉద్యోగ నియామక పత్రంతో బయటకు వెళ్లేలా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో నైపుణ్యాలు పెంపొం దించి టాప్ ఎంఎన్‌సీల్లో ఎంపికయ్యేలా తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా డెలాయిట్టే, ఇన్ఫోసిస్ తదితర సంస్థల ఫలితాలు రావాల్సి ఉన్నాయని, వాటిలో కూడా మరింత మంది విద్యార్థులు ఎంపికయ్యే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ డా.యోగేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఆర్.కె సతీష్‌బాబు, టీపీఓ బాలకోటేశ్వరరావు విద్యార్థులను అభినందించారు.

# రబీ పంట నమోదు పరిశీలన



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని 75తాళ్లూరు గ్రామంలో రబీ 2025 లో సాగుచేసి పంట నమోదు చేయబడిన రైతుల జాబితా క్షేత్రస్థాయిలో బోయపాటి రవిబాబు సహాయ వ్యవసాయ సంచాలకులు సత్తెనపల్లి వారు తనిఖీ చేసి నారు. క్షేత్రస్థాయిలో రబీ లో ఇంకా ఏమైనా పంటలు నమోదు జరగకపోయిన యెడలగ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఈనెల 23 లోగా ఇ పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు సంక్షేమ పథకాలు కొరకు ప్రతి రైతు కు రైతు విశిష్ట సంఖ్య అవసరం కావున విశిష్ట సంఖ్య నమోదు కొరకు మిగిలి పోయిన రైతులు పట్టాదారు పాస్ బుక్ కాపీ, ఆధార్, ఆధార్ అనుసంధానిత మొబైల్ నంబరు తో రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య, గ్రామ ఉద్యాన సహాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

**- జిల్లా ఇంటర్ విద్యాధికారి నీలావతి దేవి**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో సోమవారం నుంచి ప్రారంభ మయ్యే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి రెండవ సంవత్సరం పరీక్షలకు అధికారు లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. హాల్ టిక్కెట్లు ఇప్పటికే పంపిణీ చేయగా ఇంకా తీసుకోని విద్యా ర్థులు వెంటనే తమ కాలేజీల నుంచి పొందాలని సూచించారు. విధి నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించగా ప్రశ్నాపత్రాలు జిల్లాలోని 16 పోలీస్ స్టేషన్లకు చేరుతున్నాయి. పరీక్షలకు సంబంధించిన సామగ్రిని కూడా పరీక్షా కేంద్రాలకు పంపించారు. పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరా పర్యవేక్షణలో నిర్వహించబడతాయని, జిల్లా, రాష్ట్ర స్థాయి కేంద్రాల నుంచి నేరుగా మానిటరింగ్ ఉంటుందని అధికారులు తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 08647-223355 నంబర్‌ను అందుబాటులో ఉంచార న్నారు. విద్యార్థులు ముందుగానే తమ పరీక్షా కేంద్రాలను తెలుసుకుని ఉదయం 8 గంటల లోపు చేరుకోవాలని, 8:30కి హాల్‌లోకి అనుమ తిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల తర్వాత వచ్చే వారికి ప్రవేశం ఉండదని జిల్లా ఇంటర్ విద్యాధికారి నీలావతి దేవి వెల్లడించారు.

# విద్యుత్ వినియోగదారుల న్యాయ సదస్సు

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పేరేచర్ల జంక్షన్లోని సత్తెనపల్లి రోడ్డులో గల సాయి కృష్ణ కళ్యాణ మండపం నందు ఈనెల 21 వ తేదీ శనివారం విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక విజయవాడ వారి ఆధ్వర్యములో నిర్వహించనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ పుల్లారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిలకలూరిపేట డివిజన్ పరిధిలో వున్న డోకిపర్రు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, చిలకలూరిపేట టౌన్1,టౌన్ 2, రూరల్, గణపవరము, ఎడ్లపాడు సెక్షన్ లకు సంభందించిన విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారము కోరకు ఈ వేదిక నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శనివారం ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ న్యాయసదస్సు నిర్వహించబడుతుందన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షులు గౌరవనీయులు. విక్టర్ ఇమ్మానియెలు విశ్రాంత జిల్లా న్యాయమూర్తి, సాంకేతిక సభ్యులు డి.కృష్ణ నాయక్, ఆర్థిక సభ్యులు కె. కృష్ణ. స్వతంత్ర్య సభ్యురాలు శ్రీమతి ఏ. సునీత, సి ఆర్ డి ఏ పర్యవేక్షక ఇంజనీర్ ఎం. శ్రీనివాస రావు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో పరిష్కారం కాని విద్యుత్ సమస్యలు, విద్యుత్ అంతరయాలు, హెచ్చు తగ్గులు, మీటర్ సమస్యలు, బిల్లింగ్, విద్యుత్ సరఫరా కు సంబందించి న అన్నిరకాల సమస్యలు ఏదైనా వున్న యెడల వ్రాతపూర్వకంగా ఇచ్చిన యెడల సత్వరమే పరిష్కరించబడునని చిలకలూరిపేట డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ వై. ఏడుకొండలు తెలిపారు కావున పైన తెలిపిన 9సెక్షన్లోని విద్యుత్ వినియోగదారులు పాల్గొని పరిష్కారం కాని తమ విద్యుత్ సమస్యలు తక్షణమే పరిష్కరించు కోవాలని ఆయన తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఏ తమీం అన్సరియా అధికారులను ఆదేశించారు తాడేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం ఆమె పరిశీలించారు. కొలన కొండ గ్రామంలోని కన్వీనర్ స్థలాలను పరిశీలించి నివేదిక అందించాలని తాసిల్దార్ను కోరారు తాడేపల్లిలోని ఆంధ్ర రత్న పంపింగ్ స్టేషన్ నుండి ప్రాతూరు వెళ్లే మార్గంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 40 షాపుల స్థలాన్ని పరిశీలించారు తట్టుకునే విధంగా ఒకటి పాయింట్ 69 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు నులకపేటలో ఆరు కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో తెనాలి ఇంచార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి ఎంపిటిసి కమిషనర్ హాలీం భాష ఎమ్మార్వో దినేష్ రాఘవేంద్ర తాడేపల్లి ఎమ్మార్వో సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రారంభమైనట్లు అంజుమన్ కమిటీ అధ్యక్షులు,ముస్తాఫా మౌలానా తెలిపారు. బుధవారం నెలవంక కనిపించడంతో గురువారం నుండి ప్రపంచ దేశాల్లోని ముస్లింలు నెల రోజుల పాటు నియమ, నిష్ఠ, కఠోర ఉపవాస దీక్షలు చేస్తారని ఆయన తెలిపారు. ఈ మేరకు పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని గామాలపాడు మసీదు లో సాయంత్రం తోటి ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం 30 రోజుల పాటు నియమ, నిష్ఠ లతో, భక్తి, శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేయాలని అంతేకాకుండా ఈ నెల రోజుల పాటు దాన ధర్మాలు నిర్వహించాలని సూచించారు.అధేవిధంగా దాచేపల్లి పట్టణంలోని ప్రధాన మసీదుల్లో ముస్లిం సోదరులు నమాజ్ కార్యక్రమాన్ని భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. గామాలపాడు లో జరిగిన నమాజ్ కార్యక్రమం లో దాచేపల్లి మున్సిపల్ కౌన్సిలర్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించిన శోభారాణి



**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలోని శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక అర్చనలు, కుంకుమార్చనలు నిర్వహించి ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ, అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తిరునాళ్లకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సముచిత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో అభివృద్ధి పరుగులు - చిరంజీవి రెడ్డి



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో రెండు దశాబ్దాలుగా పరుగున పడిన అభివృద్ధి కూటమి ప్రభుత్వంలో పరుగులు పెడుతోందని టీడీపీ సీనియర్ నాయకులు జూలకంటి చిరంజీవి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని చెంచుకాలనీ నందు రూ. 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ పాలనలో అభివృద్ధి పడకేసిందని... నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారధ్యంలో సర్వతోముఖాభివృద్ధిపై మండలం పరుగులు పెడుతోందని చెప్పారు. అభివృద్ధే గీటురాయిగా ఎమ్మెల్యే జూలకంటి నిరంతరం పాటుపడుతున్నారని చిరంజీవి వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్లలోని ఈ-వ్యర్థాలను విడి విడిగా అందజేయాలి

### - నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పేరుకుపోయిన ఈ-వ్యర్థాలను బాధ్యతాయుతంగా విడిగా అందజేయాలని, శుక్రవారం ఈ-వ్యర్థాల సేకరణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ-వ్యర్థాలు సాధారణ చెత్తతో కలపడం వల్ల భూగర్భ జలాలు, పర్యావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉందని, అందుకే నగరపాలక సంస్థ వీటిని శాస్త్రీయంగా, పర్యావరణహితంగా నిర్వహించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రజల సౌకర్యార్థం నగరంలోని అన్ని వార్డుల్లో ఈ-వ్యర్థాల సేకరణ కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని, నిరుపయోగంగా ఉన్న సెల్ ఫోన్లు, బ్యాటరీలు, చార్జర్లు, కంప్యూటర్ భాగాల వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను ఆ కౌంటర్లలో అప్పగించాలని సూచించారు. ఫ్రిజ్ లు, టివిలు వంటి వాటిని జిఎంసి కాల్ సెంటర్ 0863 2345103 లేదా 9505378036 కి తెలియచేస్తే ఇంటి వద్దకే వచ్చి సేకరించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ గుంటూరు నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములై పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ రహదారి పై కారు పల్టీ

### - రెండు వాహనాలు ధ్వంసం - చిన్నపాటి గాయాలతో బయటపడ్డ ప్రయాణీకులు










**యడ్లపాడు మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని యడ్లపాడు జాతీయ రహదారి పై గురువారం ఉదయం రోడ్డు ప్రమాద సంఘటన చోటు చేసుకున్నది. అయితే ప్రమాదంలో ప్రాణనష్టం లేకపోవడం చిన్న చిన్న గాయాలతో బయట పడటం తో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు తెలుపుతున్న వివరాల ప్రకారం చిలకలూరిపేట నుండి గుంటూరు వైపు బైక్ పై వెళుతున్న కొండ్రుపాడు కు చెందిన బాలరాజు(24) కాలకృత్యాలు తీర్చుకొనేందుకు యడ్లపాడు సమీపంలోని జాతీయరహదారి పై రోడ్ ప్రక్కగా బైక్ ఆపగా వెనుకనే ప్రయాణిస్తున్న కారు, ఆ వెనుక వస్తున్న ఆటో ఒకదానికొకటి వరుసగా ఢీ కొట్టడం తో బైక్ వెనుక భాగం, ఆటో ముందు భాగం ధ్వంసం అయ్యాయి. బైక్ ను ఢీ కొట్టిన కారు వాగు లో పల్టీ కొట్టడంతో కారు లో ప్రయాణిస్తున్న తెనాలి కి చెందిన గనిపిశెట్టి నాగేశ్వరరావు, ఆటో డ్రైవర్ ఆరుమళ్ళ రాంబాబు, బైక్ పై ప్రయాణిస్తున్న బాలరాజు కు గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 23న వ్యవసాయ రంగ సమస్యలపై కలెక్టరేట్ వద్ద ధర్నా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొనే వివిధ సమస్యల పరిష్కరించాలని ఈ నెల 23న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావులు ఒకప్రకటలో తెలిపారు. బుధవారం బ్రాడీపేటలోని సంఘం జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భూయజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులిచ్చి పంట ఋణాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినా ఆచరణలో అమలు చేయలేదని, వెంటనే కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి పంట ఋణాలు మంజూరు చేయాలని, అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు వర్తింప చేయాలని కోరారు. జిల్లాలో రాజధాని నిర్మాకి ఔటర్ రింగ్ రోడ్డుకు, రైల్వే లైన్లకు వేలాది ఎకరాల భూ సేకరణ చేస్తున్నారని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రస్తుతం వున్న మార్కెట్ రేటును దృష్టిలో వుంచుకుని నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ళ పట్టాలు, ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, పై సమస్యల పరిష్కారినికి 23న ఉదయం 10గంటలకు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో 7 రోజులు శిక్ష

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచిన ఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని పిల్లట్ల రోడ్డుపై మద్యం సేవించి వాహనం నడుపుతున్న నల్లబోతుల రామారావు తండ్రి నరసింహారావు వయసు 27 సంవత్సరాలు కులం బోయ బట్టీల సెంటర్ పిడుగురాళ్ల టౌన్ నివాసి కు పిడుగురాళ్ల కోర్టు 7 రోజులు శిక్ష విధించింది. ఇతను వృత్తి ఆటో డ్రైవర్ వాహనం నెంబర్ ఏపీ 27 టి డబ్ల్యు 5861 వాహనంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ ఉండగా పట్టుబడినాడు పోలీసులు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఫిబ్రవరి 19న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పిడుగురాళ్ల నందు హాజరపరచగా న్యాయమూర్తి అతనికి ఏడు రోజులు శిక్ష (రిమాండ్) విధించారు.

## నేడు ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గానికి నామినేషన్ల ఉపసంహరణ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికకు ఈనెల 14 నుండి 16 వరకు వరకు అందిన నామినేషన్ల స్క్రూటిని గురువారం నిర్వహించామని, దాఖలు చేసిన నామినేషన్లు అన్నీ వ్యాలిడ్ అయ్యాయని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫిషియో జాయింట్ సెక్రటరీ, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికల అధికారి సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఎన్టీఆర్ స్టేడియంలో నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్ధుల సమక్షంలో స్క్రూటినీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ , ఎన్నికల అధికారి మాట్లాడుతూ



ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికలకు సంబంధించి ఈనెల 14 నుండి 16 వరకు నిర్వహించిన నామినేషన్ల స్వీకరణలో సెక్రటరీకి 8, ట్రెజరర్ 5, వైస్ ప్రెసిడెంట్ 5, ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ కి 18, జాయింట్ సెక్రటరీకి 7 నామినేషన్లు దాఖలు అయ్యాయని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ మేరకు గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం 1 వరకు ఎన్టీఆర్ స్టేడియంలో నామినేషన్ల స్క్రూటినీ నిర్వహించామన్నారు. సదరు స్క్రూటినీలో వచ్చిన అన్ని నామినేషన్లు వ్యాలిడ్ అయ్యాయని, అనంతరం నామినేషన్లను స్టేడియంలో పబ్లిష్ చేశామన్నారు. ఈ నెల 20 ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తైన అనంతరం తుది అభ్యర్థుల లిస్టు పబ్లిష్ చేస్తామని, మార్చ్ 1 వ తేదీన ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి అనంతరం లెక్కింపు, ఫలితాల వెల్లడి జరుగుతుందన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** బాలాజీ రావు పేటప్రధాన అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్వహకులు దుర్భా హరిబాబు గారు స్వామివారికి అమ్మవార్లకు మూలవిరాట్టు లకు అభిషేకాలు నిర్వహించి తదుపరి స్వామివారిని అమ్మవాలను పెండ్లి కుమారులుగా అలంకరణ చేశారు. తదనంతరం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అన్నప్రసాద్ వితరణ గావించారు. పెద్ద శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి పురవీధులలో ఊరేగించారు. కార్యక్రమంలో దుర్భ నరసింహ, కట్టు శ్రీనివాసరావు, నాగలక్ష్మి, వంశీ, డాక్టర్ శ్రీను, మొగసాటి సీతారామరాజు, భక్తులు పాల్గొన్నారు. రోజుకొక వాహనంపై స్వామివారిలు పురవీధులలో భక్తులకు దర్శనం ఇస్తారని దుర్భ హరి బాబు తెలిపారు.

# రంజాన్ ఉపవాసాలు ప్రారంభం

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** రంజాన్ నెలవంక కనిపించడంతో దేశవ్యాప్తంగా ఈ రోజు నుండి రంజాన్ ఉపవాసాలు ప్రారంభమైనాయి. అందులో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలోని అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ మేస్త్రి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు నమాజు అనంతరం ఒకరినొకరు రంజాన్ ఉపవాస దీక్ష శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎండి ఉస్మాన్ మేస్త్రి మాట్లాడుతూ.. ప్రపంచ మానవాళి కోసం ఖురాన్ అవతరించిన నెల ఈ రంజాన్ నెల అందుకు అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ముస్లిం సోదరుడు ఉపవాస దీక్ష ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ మేస్త్రి, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎండి గఫార్, పల్నాడు జిల్లా టీడీపీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, అంజుమన్ కమిటీ సెక్రటరీ మస్తాన్ వలి, మర్కస్ మసీదు ఆఫీస్ సాబ్ అబ్దుల్ ఖాదర్, ఎస్ బి ఆప్టికల్ జానీ భాష, లతీఫ్, బాబు, మీరావలి, జుబేర్, దనీఫ్, అజీమ్, కరిముల్లా, పట్టణ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## రైల్వే ట్రాక్ పరిశీలించిన ఆర్డీవో రమాకాంత్ రెడ్డి




**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండలంలోని రాజుపాలెం రైల్వే ట్రాక్ ను గురువారం ఆర్డీవో రమాకాంత్ రెడ్డి పరిశీలించారు, డబల్ ట్రాక్ శాంక్షన్ అయిన విషయం తెలిసిందే, దీనికి సంబంధించి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా అండర్ గ్రౌండ్ బ్రిడ్జి, లేదా ఫ్లైఓవర్ నిర్మించాలని అధికారులతో చర్చించారు. రైల్వే ట్రాక్ పక్కన కెనాల్ ఉండడంతో అండర్ గ్రౌండ్ కుదరదని అధికారులు తెలపడంతో, ఉన్నతాధికారులతో మాట్లాడి ఫ్లైఓవర్ వేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అదేవిధంగా రైల్వే శాఖ అధికారులు ఫ్లైఓవర్ వేయాలంటే సుమారు 100 మీటర్లు ఉండాలని, రైల్వే ట్రాక్ దగ్గర నుండి మెయిన్ రోడ్డు కి 60 మీటర్లే ఉందని ఇక్కడ ఫ్లైఓవర్ వేయడం కుదరదని తెలిపారు, గ్రామానికి కొంచెం దూరంలో ఫ్లై ఓవర్ నిర్మించి, ఊర్లోకి డైవర్షన్ రోడ్డు వేస్తే సరిపోతుందని అధికారులు సూచించారు, అదేవిధంగా మరొక ఎల్ సి పాయింట్ చౌటపాపాయపాలెం రైల్వే ట్రాక్ ను కూడా ఆర్డీవో రమాకాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం తాసిల్దార్ సరోజ, రైల్వే శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఆర్జేసీ ప్రిన్సిపల్, స్టాఫ్ పై చర్యలు తీసుకోండి: కుక్కమూడి ప్రసాద్

- ప్రిన్సిపల్, స్టాఫ్ నిర్లక్ష్యం వల్లే కళాశాలలో దుర్ఘటన జరిగింది
- కాలేజీ విద్యార్థులకు భద్రత, రక్షణ కల్పించాలంటూ విజ్ఞప్తి

మాచర్ల మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ ఏపీఆర్జేసీలో ఈనెల 9న విద్యార్థుల మధ్య జరిగిన దాడుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపల్ నూతక్కి సరోజినీ, స్టాప్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్, ఏపీ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజర్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సిన్హా, ఎస్పీ కృష్ణారావుకు గురువారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఏపీఆర్జేసీలో విద్యార్థుల మధ్య సినీ ఫక్కీలో గ్యాంగ్ వార్, దాడులు జరగడం దురదృష్టకరమన్నారు. కళాశాలలో ఒక యుద్ధ వాతావరణం తలపించడం శోచనీయం అన్నారు. ఈ సంఘటన కేవలం కళాశాల ప్రిన్సిపల్, స్టాప్ నిర్లక్ష్య వైఖరి వల్లే జరిగిందంటూ ఆయన మండిపడ్డారు. దాడులు జరిగిన అనంతరం తాము కళాశాలను సందర్శించి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడడం జరిగిందన్నారు. జరిగిన ఘటనపై కళాశాల విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురైనట్లు తమ సందర్శనలో తేలిందన్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయ్యే అవకాశం ఉందని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతున్నందున తమకు ఉన్నతాధికారులు భద్రత, రక్షణ కల్పించాలని కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ విషయంపై తాము జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్పీ కృష్ణారావుకు వినతి పత్రాన్ని అందించామన్నారు. ఇలాంటి సంఘటనలు కళాశాలలో భవిష్యత్తులో పునరావృతం కాకుండా విద్యార్థులకు రక్షణ, భద్రత కల్పించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. అలాగే కళాశాల అడ్మినిస్ట్రేషన్, విద్యార్థుల సంరక్షణలో పూర్తిగా విఫలమైన ప్రిన్సిపల్ నూతక్కి సరోజినీ, సంబంధిత స్టాఫ్ పై శాఖా పరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని వారు వినతిపత్రంలో డిమాండ్ చేసినట్లు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ కోటా నాయక్, లాజర్ బాబు పలువురున్నారు.



## మార్చి 24న వరల్డ్ టీబీ డే



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** మార్చి 24న వరల్డ్ టీబీ డే సందర్భంగా మంచాల గ్రామం నందు టీబీ డే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రక్షిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రక్షిత్ మాట్లాడుతూ ఫిబ్రవరి 17 నుంచి మార్చి 24 వరకు టీబీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ లక్షణాలు , టీబీ వ్యాధిని ఉచితంగా కళ్ళే పరీక్ష ద్వారా పొన్నూరు, చేబ్రోలు మండలంలో చేయించుకోవచ్చు అని సూచించారు. టీబీ మందులు వాడే సమయంలో వారి ఖాతాలో నెల నెల 1000/- రూపాయలు జమ అవుతాయని అన్నారు. దాతలు ఎవరైనా ఉంటే టిబి పేషెంట్లకు ఆరు నెలల పాటు న్యూట్రిషన్ సపోర్ట్ ని నెలకు 700/- రూపాయలు సరిపడా సరుకులు ఇవ్వవచ్చని తెలిపారు. వ్యాధి గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ ఎస్ టి ఎస్ షేక్. చాందిని, మంచాల గ్రామం సిహెచ్ఓ కళ్యాణ్, ఏఎన్ఎం సుజాత, ఆశ వర్కర్ హేమ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116